RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## 'కళ'కాలం గుర్తుండేలా

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు.





2లో

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ

మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :236 మంగళవారం 06 మే 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



2లో

# రూపాయి అప్పకూడా పుట్టని పరిస్థితి

రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు
సమరం కాదు..సంయమనం కావాలి
మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్

- రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘాలను రెచ్చగొడుతున్నాయి
- విపక్ష నేతల చేతుల్లో పావులు కావొద్దు
- అణాపైసా అప్పు పుట్టట్లేదు... ఢిల్లీ వెళ్తే అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదు
- రహదారులు వేయడం కాదు.. గుంతలు పూడ్చేందుకూ డబ్బుల్లేవు
- ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది
- పోలీసు అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర రాష్ట్రంలో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని, బద్నాం చేయాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని, ఉద్యోగులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి



2లో

భూసారాన్ని పెంచితేనే మనుగడ

ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల



2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా?

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ

భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది.



2లో

## హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం



హైదరాబాద్:,మనసాక్షి: జధాని నగరం హైదరాబాద్‌లో సోమవారం రాత్రి సమయానికి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాత్రి 8.30 నుంచి నెమ్మదిగా ప్రారంభమైన వాన జోరందుకుంది. ఫలితంగా నగరంలోని అనేక ప్రాంతాల్లో భారీగా వాన కురిసింది. మిన్ను విరిగి మీద పడ్డట్టు-గా ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. బంజారాహిల్స్, మణికొండ, మెహదీపట్నం, హైటెక్ సిటీ-, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కూడా చిరుజల్లులు కురిశాయి.

సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో భారీగానే వర్షం పడింది

## రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్‌కు బీసీ సంఘాల ధన్యవాదాలు




హైదరాబాద్,మనసాక్షి: బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును యథాతథంగా ఆమోదించి, రాష్ట్రపతికి పంపినందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో వివిధ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. "బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగిన బీసీల పోరుగర్జన జాతీయ స్థాయిలో కులగణనపై చర్చకు వచ్చింది. కులగణన చేయలేమంటూ సుప్రీంకోర్టుకు రాతపూర్వకంగా చెప్పిన కేంద్రం... జనగణనతోనే కులగణన చేస్తామని తాజాగా ప్రకటించడం హర్షణీయం. ఇది బీసీలు చేస్తున్న పోరాటాలకు దక్కిన విజయం. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తేసేలా చొరవ తీసుకోవాలి" అని వినతిపత్రంలో గవర్నర్‌ను కోరినట్లు జాజుల వెల్లడించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో బీసీ కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలగోని బాలరాజుగౌడ్,

బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.మణిమంజరి సాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



2లో

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



## తెలంగాణలో పలుచోట్ల భూప్రకంపనలు

హైదరాబాద్:,మనసాక్షి: :తెలంగాణలో పలుచోట్ల భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు- సమాచారం అందుతోంది. ఈ భూ ప్రకంపనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు- తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్తి,

ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

అమరావతి:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో–ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..
ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ
కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు


## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

విజయవాడ: అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జే తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి.. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గురై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కల్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని
సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

సిద్దిపేట:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు.
ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లుత అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని హరీశ్‌రావు తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. వివిధ కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు పక్రియ జరగడం లేదని విమర్శించారు. మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్‌పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు– చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్ఫాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా



**కుమ్రంభీమ్:** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు– చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆవాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు– ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం.
తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.



## రూపాయి అప్పకూడా పుట్టని పరిస్థితి

హైదరాబాద్:ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు– చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు.

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది.
అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు– వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

వికారాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు– ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు– అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు– రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

న్యూఢిల్లీ: భారత్–పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు–బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ– అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ– జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీ–వల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ– అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అంబర్‌పేట, బిహెచ్‌ఇఎల్ ఫ్లై ఓవర్లకు మోక్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లో అంబర్‌పేట ఫ్లై ఓవరు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట, బీహెచ్‌ఈఎల్ కూడలిలో నిర్మించిన పైవంతెనలను కేంద్ర మంత్రి
నితిన్ గడ్కరీ ప్రారంభించారు. రోడ్ల నిర్మాణం కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అందరికీ నమస్కారం, బాగున్నారా..? అంటూ తెలుగులో మాట్లాడడం మొదలు పెట్టిన ఆయన అనేక అభివృద్ధి అంశాలపై స్పందించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు సరిగా సాగడంలేదని గడ్కరీ పేర్కొన్నారు. ఈ పనుల్లో తలెత్తిన సమస్యకు పరిష్కారం కనుగొన్నామని, వేగంగా పూర్తి చేయడంకోసం కొత్త కాంట్రాక్టర్‌ను నియమించామని తెలిపారు. వచ్చే పది నెలల్లో ఫ్లై ఓవర్‌ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ భూసేకరణ వేగంగా పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ–, ఫార్మా రంగాల్లో అగ్రస్థానంలో ఉందని.. ఇన్నోవేషన్, ఎంటప్రెన్యూర్‌షిప్‌కు ఇది కేంద్ర బిందువైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అనేక నగరాల నుంచి ప్రజలు హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రధాన నగరాలతో కలిపేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందని వివరించారు. ఇండోర్–హైదరాబాద్ కారిడార్ తెలంగాణలో పూర్తయ్యిందని, మహారాష్ట్రలో కూడా పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కారిడార్‌తో 20 గంటల ప్రయాణం 10 గంటల్లో పూర్తి అవుతుందని చెప్పారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్–విజయవాడ 4 లేన్ రోడ్డు ని 6 లేన్ రోడ్డుగా మారుస్తామని చెప్పారు. నాగ్‌పూర్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన డబుల్ డెక్కర్ ఎయిర్ బస్ ను హైదరాబాద్ రింగ్ రోడ్డుపై ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాలని రాష్ట్ర మంత్రులను కోరారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల,మే 05,మన సాక్షి:



భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో రెవెన్యూ సదస్సుకు విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు.. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా అధికారులు సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించారు., రైతుల రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను సోమవారం కాకుండా మంగళవారం కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ మజీద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైజ్ఞానిక రంగంలో భారత్ దే అగ్రస్థానం

జగిత్యాల,మే 05,మన సాక్షి :




ప్రాచీన కాలం నుండి శాస్త్ర, సాంకేతిక, వైద్య, విజ్ఞాన రంగంలో భారత్ దేశమే అగ్రగామిగా ఉండేదని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతి శంకర్ అన్నారు. జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ భారత దేశంలో మేధోసంపదకు కొదవ లేదని అయితే మేదో సంపత్తిని వెలికి తీసే నాయకత్వం అవసరమని తెలిపారు.ఆర్యభట్ట, భాస్కరాచార్య, వరాహమిహిర, శుశ్రుతుడు, కణాధుడు లాంటి ప్రాచీన శాస్త్రవేత్తలు ప్రపంచానికి అవసరమైన ఎన్నో ఆవిష్కరణలు అందజేశారని తెలిపారు. ఆధునిక కాలంలో కూడా జగదీష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం, నంబి నారాయణన్ లాంటి వారు మన వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక రంగాలను బలోపేతం చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని 21 అగ్రశ్రేణి కంపెనీలకు సీఈవోలుగా భారతీయులే ఉన్నారని తెలిపారు. స్వదేశంలో మన మేధావులకు సరైన ప్రోత్సాహం లభించకపోవడంతో భారతీయుల మేధో సంపదను ఇతర దేశాలవారు ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాలను, ప్రకృతిని నిశితంగా పరిశీలించడం ద్వారా, కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ద్వారా మేధో సంపద వికసిస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్య తెలియని వారిని ఎన్ని డిగ్రీలు ఉన్నా నిరక్షరాస్యులు గానే పరిగణిస్తారన్నారు. రోజురోజుకు శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు కంప్యూటర్ విద్యను అభ్యసించాలని సూచించారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 35 రోజుల పాటు నిర్వహించే ఉచిత కంప్యూటర్ శిక్షణలో 125 మంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి అరవింద్ హాజరుకాగా వాల్మీకి ఆవాసం అధ్యక్షులు జడిగే పురుషోత్తం, కార్యదర్శి నందెల్లి మదన్ మోహన్ రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, కంప్యూటర్ శిక్షణ ఇన్చార్జ్ బెక్కం మల్లేశం బొమ్మెర సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రక్తంతో ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ చిత్రపటం



దంతాలపల్లి,మే 05,మన సాక్షి:

దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపెడ సురేష్ గౌడ్ తన అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన సందర్భంగా సోమవారం లేబరేటరీ కి వెళ్లి తన రక్తాన్ని తీయించుకొని రక్తంతో ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ చిత్రపటానికి గీయించి, పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ - ప్రమీల దమపతులకు చిత్రపటాన్ని బహుకరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్ర నాయక్ పై ఉన్న అభిమానంతో ఇలా చేశానని తెలిపాడు.

# ఘనంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

దంతాలపల్లి,మే 05, మన సాక్షి:



దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు పొన్నోటి బాలాజీ టీం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన, వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను ఎమ్మెల్యే దంపతులచే కట్ చేపించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,నాయకులు పోన్నోటి బాలాజీ, కొమ్మినేని రవీందర్, కొమ్మినేని సతీష్, సంపెట సురేష్ గౌడ్,ఎస్కె జానీ పాషా,పడిదం లింగమూర్తి, గురుపాల్ రెడ్డి, లింగారెడ్డి,రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోల్లు వీరన్న,ధర్మారపు వెంకన్న, జిల్లా,మండల,యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

నారాయణపేట టౌన్,మే 05,మన సాక్షి:

రైతుల సాగు సమస్యలు పరిష్కరించి,అధిక దిగుబడులను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమష్టిగా రైతు ముంగిట్లో శాస్రవేతలు అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని రూపొందించిందని నారాయణపేట వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పరిమళకుమార్ తెలిపారు. దీనిలో భాగంగా నారాయణపేట వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్రవేత్తలు ఈ నెల 5 నుంచి జూన్ 15 వరకు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారని, జిల్లా లోని మద్దూరు, గుండుమల్, జాజాపూర్, పేరపళ్ళ, బైరంకొండ, కంసానపల్లి, గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ వానా కాలంలో రైతులు వేయవలసిన పంటలు, ఎంచుకోవలసిన విత్తనాలు, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలు వాడకం తగ్గించడం,సాగునీటి సద్వినియోగం,పంట మార్పిడి, పురుగు ఎరువులు, రశీయలను భద్రపరుచుంచడం నేల మరియు హస్రావరణ పరిరక్షణ వంటి పద్ధతులు మేళకువళను రైతులకు ఇవ్వనున్నరన్నారు.

శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారని కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పరిమళ కుమార్, డా. జేడి, సరిత కోరారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



కొల్చారం, మే 05,మన సాక్షి:

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ అన్నారు. కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించు కోవాలని సూచించారు. ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ నవీన్ కుమార్, గ్రామస్థులు దొడ్లే ఆంజనేయులు, శివప్ప శ్రీశైలం, ఆరే రవీందర్, అరే దత్తు రావు, టేక్మాల్ సిద్ధప్ప, సొసైటీ డైరెక్టర్ గంగయ్య, సీతారాల సత్తయ్య, బంధం మల్లయ్య, జి నవీన్, ఆయలి శ్రీకాంత్, కసిర్ల గోపాల్, ఆయలి కృష్ణ, నర్సింలు,రాచప్ప, నవీన్, సొసైటీ సిబ్బంది బీరప్ప, మోటమీది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు న్యాయం చేయాలి

ముదిగొండ,మే 05,మన సాక్షి:



మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ పేదలకు అన్యాయం జరుగుతుంది అని తెలుసుకొని, ప్రభుత్వం చేపట్టబోయే పథకాలలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టండి కొన్ని గ్రామాలలో ఇంకా నిరుపేదలు ఉన్నారు అని ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండలం పక్షాన ఈరోజు జరిగినటువంటి గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందించి పలు సమస్యలను ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ కొనసాగించాలని గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు ఇవ్వలేదు కాబట్టి ఇప్పటికైనా రేషన్ కార్డులు పంపిణీ జరగాలని మండలంలో పలు సమస్యలపై వివరించారు .ఈ కార్యక్రమంలో (ఎమ్మార్పీఎస్ ) ముదిగొండ ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, జొన్నలగడ్డ మునేష్ మాదిగ, జయరాజు ,తదితరులు పాల్గొన్నారు..


# ఏటీసీని సందర్శించిన ఎంపీ గడ్డం వంశీ



మందమర్రి రూరల్,మే 05,మన సాక్షి:

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో గల ఏటీసీని పెద్దపల్లిఎంపీ గడ్డం వంశీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్లు సందర్శించారు.అధికారులతో ఏటీసీ లోని పరికరాలను గూర్చి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు ఏటీసీ టెక్నాలజీ ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు ఏటీసీకి కావాల్సిన అన్ని వసతులు కల్పించడంలో ముందుంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మండల తాసిల్దార్ సతీష్ ఎంపీడీవో రాజేశ్వర్ మండలంలోని నాయకులు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట టౌన్,మే 05,మన సాక్షి:

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ జిల్లాలో నిర్వహిస్తున్న 50 వేసవి శిబిరాల నిర్వహణ తీరు గురించి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 15 రోజులు పాటు కొనసాగే శిక్షణలో రోజువారి అంశాలను ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాలని ప్రతి కేంద్రానికి నలుగురు వాలంటీర్లను తప్పనిసరిగా నియమించుకొని 100 మంది విద్యార్థులు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని అన్నారు.ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు క్యాంపును సందర్శించి ఆంగ్లం, గణితము, సైన్స్ ఎక్స్ పైర్ మెంట్లను నిర్వహిం చుటకు తగు ప్రణాళికలు రూపొందిం చుకోవా లన్నారు. అవసరమైన సందర్భంలో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవచ్చని సూచిస్తూ కేజీబీవీలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపు ను మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో స్థానిక మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, అకాడమీక్ మానీటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జి సి డి ఓ నర్మద పాల్గొన్నారు.

# భీంగల్ లో స్వల్ప భూకంపం

భీంగల్,మే 05,మన సాక్షి:

భీంగల్ పట్టణ కేంద్రంలో సోమవారం సాయంత్రం 6.45 గంటలకు స్వల్ప భూకంపం వచ్చింది. సాయంత్రం భూకంపం రావడంతో ఇండ్ల లోంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. భూకంపం రావడం తో ఇండ్లలోకి వెళ్లేందుకు జనం భయపడ్డారు. స్వల్పంగా భూమి కంపించి ఆగిపోవడం తో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఇండ్లలోంచి బయటకు వచ్చిన జనాలు భూకంపం గురించి చర్చించుకున్నారు.సిరికొండ, వేల్పూర్, భీంగల్ లలో కూడ స్వల్ప భూకంపం

# ఫార్మర్ రిజిస్టర్ కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు



మందమర్రి రూరల్,మే 05,మన సాక్షి:

దేశవ్యాప్తంగా రైతులందరికీ ఆధార్ కార్డు తరహాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్డులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేయ ఉన్నారు.11 అంకెలతో కూడిన ఈ విశిష్ట కార్డు కోసం ప్రతి రైతు వ్యవసాయ శాఖ కార్యాలయంలో నమోదు చేయాల్సి ఉంటుందని మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మండల పరిధిలోని సారంగపల్లి వద్ద కొనుగోలు సెంటర్ దగ్గర ఏర్పాటుచేసిన ఫార్మర్ రిజిస్టర్ కార్డు దరఖాస్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్యాలయంతోపాటు మీసేవ కేంద్రాల్లో కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్డు లేకుంటే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ ఫలాలు అందవని తెలిపారు. ఈ ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో సోమవారం నుండి ప్రారంభం కావడం జరిగిందని అధికారులు వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ వంటి బీమా వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రైతుల వివరాలు సక్రమంగా లేనట్లయితే ఈ రైతులకు వర్తించవని తెలియజేశారు.

# జన కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

నారాయణపేట టౌన్,మే 05,మన సాక్షి :

దేశ వ్యాప్తంగా జన కులగణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటున్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు.దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరు తుందన్నారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు,రిజర్వేషన్లు అభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందనీ అన్నారు.

# ముదిగొండలో దారి మూసివేత పై కలెక్టర్‌కు వినతి

**ముదిగొండ, మే 05,మన సాక్షి:**



మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ముదిగొండ మండల యూత్ లీడర్, మానవ హక్కుల సంఘం (ఎన్ హెచ్ ఆర్ జి) మండల అధ్యక్షుడు మల్లారపు ఉపేందర్ పశువుల ఆసుపత్రి నుండి మహిళా డైరీ శీతలీకరణ కేంద్రం మీదుగా హై స్కూల్ వైపు వెళ్లే రోడ్డును మూసివేయడం వల్ల సువర్ణపురం ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాత ఊరుకు చెందిన వారు బోరింగ్ వాటర్ తీసుకొచ్చే దారిలో ఈ అడ్డంకి తలెత్తింది. దారి మూసివేత కారణంగా వైన్ షాప్ ముందు మార్గాన్ని వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది మహిళలకు, విద్యార్థులకు నిత్యం ప్రతి రోజు జీవితంలో ఇబ్బందులకు దారి తీస్తోంది ఈ సమస్యను మల్లారపు ఉపేందర్ మే 3న డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనల మేరకు మే 5న ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో సమస్యను వ్యక్తిగతంగా వివరించారు. అదే సమయంలో ముదిగొండ గ్రామంలోని పాత గ్రంథాలయం శిథిలావస్థలో

ఉందని, కొత్తగా గ్రంథాలయం నిర్మించాల్సిన అవసరం ఉందని

వివరించారు వినతిపత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, మూసివేసిన దారిని తిరిగి తెరవడం విషయంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మల్లారపు ఉపేందర్ ముదిగొండ ప్రజల తరఫున స్పందించిన జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

# వనజీవి రామయ్య ఆశయాన్ని కొనసాగిద్దాం

**కొండమల్లేపల్లి,మే 05,మన సాక్షి:**



డాక్టర్ పద్మశ్రీ దారిపెల్లి రామయ్య ( వనజీవి రామయ్య) ఆశయాలు కొనసాగిద్దామని డాక్టర్ వీరభోగ వసంత రాయలు, కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము అన్నారు. వాస్విక్ ఫౌండేషన్ తెలంగాణ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్య కృతజ్ఞత (సంస్మరణ) సభను హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ప్రసాద్ లాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ వనజీవి రామయ్య తన 50 సంవత్సరాల జీవితాన్ని మొక్కలు నాటడం కోసమే త్యాగం చేశాడని సూచించారు. కోటిన్నర మొక్కలు నాటిన అపర భగీరథుడని కొనియాడారు. తనకున్న మూడు ఎకరాల భూమిని కూడా అమ్మి మొక్కలు నాటడానికే ఉపయోగించాడు అంటే ఆయనకు ప్రకృతిపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన సేవలు గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుని ఇవ్వడం ఆయనకు గౌరవ ప్రదమని అన్నారు. ఆయనకు ఉన్న మొక్కలు నాటే ఆశయాన్ని మేము కూడా కొనసాగిస్తామని వారన్నారు . వృక్షో రక్షతి రక్షితః అనే

నినాదాన్ని ముందుకు

తీసుకెళ్తామని ఈ సందర్భంగా సూచించారు. మానవ మనుగడకు ప్రకృతి పచ్చదనం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటి కాపాడాలని ఈ సందర్భంగా సూచించారు .వనజీవి రామయ్య భౌతికంగా లేకపోయినా ఆయన మొక్కల రూపంలో మన మధ్యనే ఉన్నాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# తహసీల్దార్ పనితీరు పై రైతుల నిరసన..!

**రామసముద్రం,మే 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల తహశీల్దార్ నిర్మాలాదేవి పని తీరుపై మండల రైతులు,ప్రజా సంఘాలు,ప్రజాప్రతినిధులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తహశీల్దార్ నిర్మలా దేవి భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులు, ప్రజాప్రతినిధులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తోందనీ, అందువల్ల సమస్యలు మరింత జటిలం అవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే రోజు రైతుల నుండి అర్జీలు స్వీకరించి పరిష్కారం చూపాల్సి ఉంది.అయితే ఉదయం 11నుండి మధ్యహ్నం 2గంటల వరకే అర్జీలు స్వీకరించి తదుపరి వచ్చే భూ సమస్యల రైతుల నుండి అర్జీలు స్వీకరించడం లేదని, సుదూరం నుండి వచ్చిన రైతులు నిరుత్సాహంతో వెనుదిరిగి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా వి ఆర్ ఎ ,వి ఆర్ ఓ, అనుమతి ఇచ్చినా ఫ్యామిలి సర్టిఫికెట్ జారీ కోసం మొత్తం కుటుంబ సభ్యులను తహశీల్దార్ కార్యాలయానికి వస్తే తప్పా ఫ్యామిలి సర్టిఫికెట్ ఇవ్వడం లేదని బాధిత రైతులు అవేదన వ్యక్తం చేశారు.మండలంలోని ఎర్రనేల పల్లె,చిట్టెం వారి పల్లె రైతులు మాట్లాడుతూ తమ భూ సమస్యల పరిష్కారం లో తమకు అన్యాయం జరిగిందని ,పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయం కు వస్తే తహసీల్దార్ వారితో దురుసుగా ప్రవర్తింఇస్తున్నారని, ఈ విషయమై జె సి కి పిర్యాదు చేసినా తహసీల్దార్ ధోరణి మారలేదని , ఈ విషయమై త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని కమ్మావారిపల్లె సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ నాయుడు,మాజీ సర్పంచ్ చలపతి నాయుడు తెలిపారు. ఇదిలా ఉండగా తహశీల్దార్ నిర్మలా దేవి తీరును నిరసిస్తూ సోమవారం మండలంలోని రైతు సంఘాలు,ప్రజా ప్రతినిధులు,కుల సంఘాలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయాలని ప్రయత్నించగా తహసీల్దార్ కార్యాలయం ముందు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు జిల్లాలో నిరసనలకు, ర్యాలీలకి అనుమతి లేదని అడ్డుకున్నారు.దీనితో నిరసన కార్యక్రమం వాయిదా వేసుకున్న నిరసన కారులు తహసీల్దార్ నిర్మలా దేవి పద్ధతిఆర్చుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని స్పష్టం చేశారు

. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ మండల శాఖ అధ్యక్షుడు జయరాజ్,సభ్యులు బాలాజీ,కొమ్ము నారాయణస్వామి,రమణ, రామాం జులు, టిడిపి నేతలు,మాజీ ఎంపిటీసీ సుధాకర్ రెడ్డి,టేకుపల్లె రమణ,వెంకటేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల,మే 05,మన సాక్షి:**



సోమవారం రోజున జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీలో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లతతో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ అర్బన్ తహసిల్దార్ రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కి అభివృద్ధికై ఎమ్మెల్యే వినతి

**మల్కాజిగిరి జిల్లా,మే 05,మన సాక్షి:**




సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ కు సంబంధించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని, మరిన్ని మల్కాజిగిరి సర్కిల్ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సికింద్రాబాద్ జోన్ జాయింట్ కమిషనర్ కి అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఇందులో ముఖ్యంగా నేరేడ్ మెట్ డివిజన్ లోని స్వర్ణాంధ్ర కాలనీ, గోల్ఫ్ ఫ్రైడ్లలో డ్రైనేజ్ అవుట్లెట్ సమస్య, బాక్స్ డ్రైన్ నిర్మాణం, భరణి కాలనీ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, మధుర నగర్ మెయిన్ రోడ్డు నుండి రేణుక నగర్ వరకు బాక్స్ ట్రైమ్ నిర్మాణం, వినాయక నగర్ డివిజన్ లోని ఎల్ కాలనీ ముస్లిం స్మశాన వాటికలో లో ఉన్న రాతి శిలలను తొలగించాలి, నీటిపారుదల శాఖ సంబంధించి నియోజకవర్గంలోని నాలాలు చెరువులకు సంబంధించిన విషయాల గురించి చర్చించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ డాకు నాయక్, సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ సంగీత, డిఈ పద్మలత, ఆర్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసన్న, సీనియర్ ఎంటమాలజీ దుర్గాప్రసాద్, వెటర్నరీ సద్గుణ, ఇరిగేషన్ డిఈ శుక్లజ, ఏఈ సుధీర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జికే హనుమంతరావు, అమినుద్దీన్, మధుసూదన్ రెడ్డి, శివకుమార్ , దారా శ్రీనివాస్ రెడ్డి, చిందం శ్రీనివాస్, భాగ్యనంద్, ఇబ్రహీం, వంశీ, రాజశేఖర్ రెడ్డి, సంతోష్ గుప్తా, కాలనీవాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**దామరచర్ల,మే 05,మన సాక్షి:**



మండల పరిధిలోని బొత్తలపాలెం గల తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల%చ%కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు 2025–2026 విద్యా సంవత్సరానికి 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రథమ సంవత్సరానికి గ్రూపుల వారిగా ఎంపీసీలో:40 సీట్లు,బైపీసీలో:40 సీట్లు,ఎంఈసిలో:40 సీట్లు, సీఈసీలో:40 సీట్లు మొదలగు వాటికి సీట్లను భర్తీ చేస్తామని తెలియజేశారు. ఈ అవకాశం ఈనెల 5వ తేదీ నుండి 20 తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎంపిక చేయబడిన విద్యార్థుల జాబితాను ఈనెల 25వ తేదీన కళాశాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శింపబడుతుందని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థుల యొక్క సర్టిఫికెట్ల వెరిఫికేషన్ 27వ తేదీ నుండి 31 వరకూ పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ, నోట్ బుక్స్, సువిశాలమైన ఆటస్థలం ,తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు డిజిటల్ బోర్డ్ ద్వారా విద్యబోధన చేయడం జరుగుతుందని,పోటీ పరీక్షలకు సన్నతమైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, వృత్తివిద్య కోర్సులు మరియు బ్యూటీ వెల్నెస్, బాలికలకు

హాస్టల్ సదుపాయం మరియు స్కాలర్షిప్స్ సదుపాయం కలదని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# సీఎంకు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ కృతజ్ఞతలు

**జగిత్యాల, మే 05,మన సాక్షి:**



ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు.సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి అన్నారు.

# మహిళ గర్భం నుండి 4కిలోల క్యాన్సర్ కణితి తొలగింపు

**నారాయణపేట టౌన్,మే 05,మన సాక్షి:**



దామరగిద్ద గ్రామానికి చెందిన ఉశంతమ్మ అనేమహిళా గత కొన్ని నెలలు గా కడుపులో ఉన్న 4కిలోల క్యాన్సర్ కణితి తో బాధపడుతూ కొన్ని నెలలుగా చికిత్స తీసుకుంటుంది. జిల్లా కేంద్రంలోని గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో వైద్యులను సంప్రదించగా మహబూబ్ నగర్ కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు రాజ్ కుమార్, గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్, స్త్రీ వైద్య నిపుణురాలు గీత ఆధ్వర్యంలో సోమవారం అరుదైన శస్త్ర చికిత్స తో ఆ మహిళా గర్భంలో గల 4కి లోల క్యాన్సర్ కణితిని తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులతో పాటు ఉ సేనమ్మ కుటుంబికులు బంధువులు పలువురు ఆపరేషన్ చేసి కణితిని విజయ వంతంగ తొలగించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో కట్టదిట్టమైన భద్రత

**చింతపల్లి,మే 05,మన సాక్షి:**



ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే గ్రామాలకు వచ్చి వెళ్లే అపరిచిత వ్యక్తులను గుర్తించడంతో పాటు గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో సద్వినియోగం అవుతాయని నాంపల్లి సిఐ రాజు అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని రోటి గడ్డ తండాలో ఆ గ్రామం మాజీ సర్పంచ్ పద్మ పూల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు.అనంతరం వారు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మారుమూల గ్రామాలలో ఎవరు వస్తుంటారు ఎవరు పోతుంటారో తెలియకుండా పోయిందని, దీంతో గ్రామాలలో సరియైన భద్రత లేకపోవడంతో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయని, అంతే కాకుండా పట్టపగలే గ్రామాలలో దొంగతనాలు కూడా జరుగుతుండడం మనం అక్కడక్కడ చూస్తున్నామన్నారు. అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి వ్యక్తిని మనం గుర్తుపట్టే విధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాల ద్వారా మోసగాలను గుర్తించడం జరుగుతుంది అన్నారు. మాజీ సర్పంచ్ పద్మాపూర్ సింగ్ నాయక్ తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రతి ఇంటికి రక్షణ ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్ఐ బి యాదయ్యకు గ్రామ ప్రజలు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ పుల్ సింగ్ సింగ్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి కాసారం మల్లయ్య హరి ప్రసాద్, కైలాస్,రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్,మే 05,మన సాక్షి:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధించినవి 32 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ:3 కోట్లతో బీటీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన

**ధర్మారం, మే 05,మన సాక్షి:**



సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, దేశ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల ల నాయక్ , కాడే సూర్యనారాయణ , దేవి జనార్ధన్ . ఓరెం చిరంజీవి , కంసాని ఎల్లయ్య, ఎండి అస్సరఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

**సూర్యాపేట రూరల్,మే 05,మన సాక్షి:**

ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని ప్రాంతీయ ఉద్యాన అధికారి కట్ట స్వాతి అన్నారు మండల పరిధిలో ని కసారాబాద్ గ్రామంలో ఏషాబోయిన మల్లేష్ వేసిన ఆయిల్ పామ్ తోటలో రైతులకు అవగాహనా సదస్సు



నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధర టన్ను కు 21000/- రూపాయలు ధర పలుకుతుందన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి శశి కుమార్, క్షేత్ర సహాయకులు యానాల సుధాకర్ రెడ్డి,రంగు ముత్యంరాజు, రైతు ఏషాబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా శంకర్ గౌడ్

**నకిరేకల్,మే 05,మన సాక్షి:**



నకిరేకల్ మండలంలో తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అటువంటి సమావేశంలో నకిరేకల్ మండల నూతన ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నిమ్మల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నోముల సైదులు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధగోని సైదులు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉపేందర్, రాకేష్, నరసింహారావు, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 30 యూనిట్లు మంజూరు

**రామసముద్రం,మే 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 30యూనిట్లు మంజూరయ్యాయని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో మాట్లాడుతూ నెట్ సెంటర్, ఎలక్ట్రీకల్, బేకరీ వంటి పలు రకాల యూనిట్లకు 40 నుంచి 60శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. అర్హులైన ఎస్సి లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులు లబ్దిదారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు గడ్డిఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు తిప్పన్న, నాగరాజస్వామి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, మే 05,మన సాక్షి:**



బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని తెలిపారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

## కేసీఆర్ సభకు వెళ్లినందుకు ఇందిరమ్మ ఇల్లును తీసివేశారు

**గుర్రంపోడు, మే 5, మనసాక్షి**



గత నెల 27 తారీకు ఎల్కతుర్తి (బిఆర్ఎస్) కెసిఆర్ బహిరంగ సభకు పోతే ఇందిరమ్మ ఇల్లు లిస్టులో నా పేరు సెలెక్ట్ చేశాక తీసేసారని నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన దళిత యువకుడు సాయి
ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను మొదటి అర్హున్ని, అధికారులు వచ్చి మా ఇంటికి వచ్చి చూడాలని కోరారు. వానొచ్చి వరదొచ్చి నీళ్లు వచ్చి మొత్తం ఇంట్లో నిలబడతాయని, నాకు ఇల్లు రాకపోతే పురుగు మందు డబ్బా తాగి చచ్చిపోతా అని పేర్కొన్నాడు.

## పర్మిషన్ లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించొద్దు

**దేవరకొండ, మే 05, మనసాక్షి :**




ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...దేవరకొండ పట్టణంలో పర్మిషన్ లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించి మోసపోవద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ నియోజకవర్గం కార్యదర్శి బుడిగ వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో,ఐపీఎల్,ఐఐటి,స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో పర్మిషన్ లేకుండానే తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో దేవరకొండ మండల కార్యదర్శి రామవత్ రాజేష్, చరణ్,సుందర్,గణేష్,మనోహర్, ఆంజనేయులు,శ్రీకాంత్, యశ్వంత్, కార్తీక్, ఏసొబ్, రమేష్, రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వాకసాయి ధీరాజ్ కు అభినందనలు

**భీంగల్,05,మన సాక్షి:**



హైదరాబాదులోని సిబిఎస్ఇ పాఠశాలలో చదువుతున్న నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామానికి చెందిన వాకా శ్రీహరి తనయుడు ఐదోవ తరగతి చదువుతున్న వాక సాయి ధీరాజ్ 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2024 -25 అండర్ 14 బాయ్స్ నేషనల్ స్థాయి గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. చక్కటి ప్రతిభ కనబరిచిన వాక సాయి ధీరాజ్ కు 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ నిర్వాహకులు సర్టిఫికెట్ తో సన్మానించి అభినందించారు.అతిచిన్న వయసులో హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు వెళ్లి నేషనల్ స్థాయిలో పోటీలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబడచినందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు విద్యార్థికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపాలి

**అర్వపల్లి,మే 05,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందని, ఫిజికల్ డైరెక్టర్ వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు పి మల్లేష్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా,సోమవారం ప్రత్యేకంగా తయారు చేసిన ఆడియో క్యాసెట్ల పాటల మటల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పిస్తున్నారు. కుంచమర్తి, అడివేముల, గ్రామాలలో విద్యార్థులు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అర్వపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వి శ్రావ్య 562 మార్కులు సాధించి తుంగతుర్తి నియోజకవర్గం టాపర్గా నీ లిచిందని అన్నారు, అదేవిధంగా 10 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదునాతనమైన డిజిటల్, విద్య బోధన, కంప్యూటర్ విద్య, క్రమశిక్షణతో కూడిన ఆటలు ఉంటాయని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగన్న, కోటమర్తి వీరన్న, సిబ్బంది కనుక్కు నరసయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## కల్వర్టు పనులకు ప్రారంభం



**అర్వపల్లి,మే 05,మన సాక్షి:**

మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో కుమ్మరి వారి కుంట నుండి వెళ్లే ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఆదేశాలతో కల్వర్టు నిర్మిస్తున్నట్టు, పిఎ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం పనులు ప్రారంభించారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళితే తక్షణం పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, బచ్చాటి ప్రవీణ్, భయ్యా గంగయ్య, వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి వీరేష్ చంద్రయ్య, జక్కి స్వామి మల్లారెడ్డి బాబు నరసింహా రామ్మూర్తి సంపత్ వెంకటయ్య పాల్గొన్నారు.

## బేరీలు మోగిస్తూ సందడి చేసిన ఎమ్మెల్యే



**అర్వపల్లి,మే 05,మన సాక్షి:**

యాదవుల ఆరాధ్య దైవం చౌడమ్మ జాతరలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ పాల్గొని బేరీలు మోగిస్తూ కళాకారులను అలరించారు.మండల పరిధిలోని కోడూరులో సోమవారంఅంగరంగ వైభవంగా చౌడమ్మ తల్లి జాతరను నిర్వహించారు. జాతరకు ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద డోలు, బెరీలు మోగిస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు సామ అభిషేక్ రెడ్డి,శ్రీనివాస్, గుయ్యం బాబు, వెంకన్న, మల్లయ్య, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంపై సమీక్ష సమావేశం



**కంగ్టి, మే 05, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో సోమవారం రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికపై ఎంపిడిఓ సత్తయ్య నేతృత్వంలో కమిటీ సభ్యులు కసరత్తు చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..రాజీవ్ యువ వికాస్ పథకం కింద 1384 మంది ఆన్లైన్లో దరఖాస్తు పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న పత్రాలు ఎంపీడీవో కార్యాలయం సమర్పించని లబ్ధిదారులు,

గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా,ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 7వ తేదీలోగా పత్రాలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుభాష్, ఏపిఎం చంద్రశేఖర్, కంగ్టి, తడ్కల్,వాసర్ బ్యాంకు మేనేజర్లు, ఎస్సీ కార్పొరేషన్ మండల కమిటీ సభ్యులు రామస్వామి, ఎస్టి కార్పొరేషన్ మండల కమిటీ సభ్యురాలు పోలమని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రెజ్లింగ్ క్రీడాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్,మే 05 మన సాక్షి:**

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టరేట్ లో సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. ఈనెల 1న హైదరాబాదులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్ లో 49 కేజీ ల కేటగిరీలో బాలమణి 73 కేజీల కేటగిరిలో శివరంజని గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులను అభినందించి సన్మానించారు. ఈనెల 25వ తేదీ నుండి చండీగఢ్ లో జరిగే జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ క్రీడాకారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వెంకటేష్, అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్, పీడీలు బాలరాజ్, వెంకటేష్, సాయినాథ్, బాలరాజ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన



**జగిత్యాల,మే 05,మన సాక్షి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలం కీచులాటపల్లిలో సోమవారం సాయంత్రం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ తో కలిసి 20 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకెళ్తున్నదని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. సన్నరకం వరి ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు 500 రూపాయల బోనస్ ఎకరాకు రైతులకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు కీచులాటపల్లిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డుల నమోదు చేసుకోవాలి

**కంగ్టి,మే 05, మన సాక్షి :**



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కొత్తగా రూపొందించిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్డును రైతులు నమోదు చేసుకోవాలని ఏఈవోలు హన్మండ్లు, సంతోష్ కోరారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని తడ్కల్,నాగూర్ (బీ) గ్రామాల్లోని రైతు వేదికలో రైతు గుర్తింపు కార్డును నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్లస్టర్ పరిధిలోని రైతులు రైతు వేదికకు వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 5 నుంచి జూన్ 6వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఆధార్ తరహాలో 11 నంబర్లతో కూడిన విశిష్ట గుర్తింపు కార్డును ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తడ్కల్,నాగూర్ బీ, క్లస్టర్ పరిధిలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# వాహనాలు తనిఖీ

**చిట్యాల,మే 05,మన సాక్షి:**



నల్గొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సీఐ నాగరాజు , ఎస్సై ధర్మ ఆధ్వర్యంలో నాఖాబంది నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా నంబరు ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను 20 పట్టుకున్నారు నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలను నడపారాదని ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని లేనిచో వాహనాలని జప్తు చేస్తామని సి ఐ హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపరాదని, పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమస్యకు పరిష్కారం..మన సాక్షి కథనానికి స్పందన..!






**దేవరకొండ,మే 05,మన సాక్షి** :దేవరకొండ మున్సిపాలిటీలో ఖీల్ల పార్కు ఏర్పాటు చేశారు. నిత్యం వందల మంది ప్రజలు, చిన్నపిల్లలతో... కళకళలాడే ఆ ఖీల్ల పార్కు ప్రస్తుతం వెలవెలబోతోంది. పార్కు లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో అంధకారం అలుముకుంది. అనే మనసాక్షి పత్రికలో వచ్చిన కథనానకి స్పందించిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారం చేసినందుకు మనసాక్షి పత్రికకు, అధికారులకు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపినారు.

# 7న జరిగే వాసవి మాత జయంతి మహోత్సవానికి తరలిరావాలి

**రామసముద్రం,మే 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని బజారు వీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం అమ్మ వారి జయంతి మహోత్సవం జరుగుతుందని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు శెట్టి, యువజన సంఘం జై కుమార్, మహిళా సంఘం సుబ్బమ్మ, వాసవి క్లబ్ అధ్యక్షురాలుపూర్ణిమ, శ్రీనివాసులు, (శ్రీనివాస జ్యులరీ ) గబ్బురి సుదర్శన్ బాబు, నాగభూషణ్ శెట్టి చిన్ని(మెడికల్) రాజశేఖర్,నాగరాజు(అప్పి )బద్రీనాథ్,రమేష్ సురేష్(చిన్న ) మధు సూదన్, హార్డ్ వేర్ రమేష్, సురేష్, ఆదేప్పశెట్టి,దినేష్ మురగన్ ఏంటర్ ప్రయిస్ నాగేంద్ర, మణికంఠ మధు,సత్యనారాయణ ,హొటల్ చలపతి, శ్రీనాథ్, నరసన్న,ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు మహా ప్రాకార ప్రదక్షణం, చండీ హోమం, పంచామృతాభిషేఖం, సహస్ర నామ కుంకుమార్చన,12-30 కి పూర్ణాహుతి జరుగుతుందని వారు వివరించారు. సాయంత్రం 7గంటలకు ఆర్య వైశ్య మహిళామూర్తులతో శ్రీ వాసవిమాతకు లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. కావున భక్తా దులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవాసవిమాత అనుగ్రహము పొందవలిసినదిగా వారు కోరారు.

## లారీ ఢీ కొట్టి బీహార్ మహిళా మృతి..!

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

**గుర్రంపోడు,మే 05,మన సాక్షి:**



గుర్రంపోడు మండలం చేపూర్ నుండి గుర్రంపొడుకి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని నల్గొండ నుండి దేవరకొండ వైపు వెళు తున్న లారీ చేపూరు ఎక్స్ రోడ్ వద్ద ఢీకొట్టడంతో అంజుమ ఖాతాన్ అనే మహిళ మృతిచెం దగా ఇద్దరికి వ్యక్తులకు తీవ్ర గాయపడ్డా వారిని నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన మహిళను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించడం జరిగింది. గుర్రంపూడు మండలం పోచంపల్లి గ్రామంలో కోళ్ల ఫామ్ లో పనిచేస్తున్న అల్లుడు ఆరు నెలలు ప్రెగ్నెన్సీ ఉన్న కూతుర్ని చూడడానికి వచ్చిన మహిళ మృతి చెందడం జరిగింది. మృతురాలు కూతురు సకినా కథూన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై మధు తెలిపారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



**అర్వపల్లి,మే 05 మన సాక్షి:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కసర్ల పాడు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు మద్దతిచ్చి కార్మికులను అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. మోడీ విధానాలకు, వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక వర్గాలు ఏకమై హక్కుల కొరకు పెద్ద ఎత్తున ఉద్యమ స్థానం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పులుసు సత్యం, జిల్లా కమిటీ సభ్యులు శిగ శ్రీను, మచ్చ నరసయ్య, పాల్గొన్నారు.

## 7లోగా ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులు ఇవ్వాలి

**కంగ్టి, మే 05, మన సాక్షి :**



రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికకు కమిటీ సభ్యులతో ఎంపిడిఓ సత్తయ్య సోమవారం సమావేశమయ్యారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో రాజీవ్ యువ వికాస్ లో ఇప్పటివరకు మొత్తం 1324 దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ ఫామ్ ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వనివారు 285 మంది ఈనెల 7 లోగా ఇవ్వాలన్నారు. లేదా తమ గ్రామపంచాయతీ కార్యదర్శిలకు అప్లికేషన్ ఫామ్స్ ఇవ్వాలని పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దామరచర్ల,మే 05,మన సాక్షి:**

విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ అబ్దుల్ హబీబ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నేడు దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలోగల నర్సాపురం ఫీడర్ కింద ఉన్న గ్రామాలు రాజాగట్టు,నర్సాపురం, శాంతినగర్ మొదలగు గ్రామాలకు ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎందుకంటే ఆ లైన్ కింద 11/ కెవి పోల్స్ వేయడం జరుగుతుందని కనుక అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

# డ్రగ్స్ వద్దు..ప్రాణం ముద్దు



**అర్వపల్లి,మే 05,మన సాక్షి:**

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారిని మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా తనవంతు కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ను ప్రజలు కొనియాడుతున్నారు. మండల పరిధిలో జరుగుతున్న చౌడమ్మ జాతరలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచుతూ, ఆకర్షణమైన వింత బట్టలు వేసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం ,ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు, సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ మైకు పట్టుకుని ఎక్కడ జాతర జరిగిన, సంతలు, జరిగిన అక్కడ ప్రత్యక్షమై తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు రాచకొండ ప్రభాకర్ తెలిపారు. సమాజ సేవలో తన వంతు సహాయంగా విద్యార్థులను మత్తువైపు వెళ్ళకుండా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్రభాకర్ చేస్తున్న కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ

**రామసముద్రం మే 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. సోమవారం సాయంత్రం కర్ణాటక భార్డర్ నుంచి వచ్చి పోయే వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. వాహనాలు తనిఖీ లో పాల్గొన్నా ఎస్సై జి.రవి కుమార్,బాలాజీ, సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు .

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితుల ఆందోళన

**దామరచర్ల,మే 05,మన సాక్షి:**



నల్గొండ జిల్లా దామరచర్ల మండలం మోదుగుల కుంట తండా, కపుర తండా గ్రామస్తులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే ఆర్ అండ్ ఆర్ సెంటర్ కింద 2020/2021లో 180 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు విడుదల కాగా గ్రామ మాజీ సర్పంచ్ మరియు వారి కుటుంబ సభ్యులు తండా వాసులను మోసం చేసి కాంట్రాక్టర్ కు అగ్రిమెంట్ రాసి ఇచ్చారని వారు వాపోయారు. గ్రామ ప్రజలను మోసం చేసి డబుల్ బెడ్ రూమ్ కాంట్రాక్ట్ దక్కించుకున్న అతను వాటి నిర్మాణాలపై అవకతవకలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. మొత్తం విడుదల అయిన ఇండ్లు 180 ప్రస్తుతం పూర్తయిన ఇండ్లు 101అయితే ఒక్కొక్క ఇంటి లబ్దిదారుల నుంచి అక్రమంగా 5500 రూపాయలను సదరు కాంట్రాక్టర్ వారి నుండి వసూలు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క లబ్ది దారునికి రావలసిన మొత్తం ఐదు లక్షల నాలుగు వేలు అయితే కొంతమంది లబ్దిదారులకు ఒక్కొకరికి నాలుగు లక్షలు ఇచ్చి మిగతా మొత్తం తన దగ్గరే ఉంచుకున్నాడని రావలసిన మొత్తం డబ్బులను అడిగితే వారిపై దాడికి తెగబడుతున్నారని ఆరోపిస్తున్నారుగతంలో జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్, తాహసిల్దార్ తదితర అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దేవి అమ్మవారి పుట్టినరోజు వేడుకలకు ఆహ్వానం

**రామసముద్రం,మే 05,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో బుధవారం 7వ తేదీన జరిగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు వేడుకలకు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ని రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సిబ్బంది మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారుడు తలశెట్టి రమేష్, గూడూరు హరి, పచ్చిపులుసు ధనుంజయ, వల్లం కొండు చంద్ర, భవిరిశెట్టి రెడ్డయ్య, మరియు ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## సమ్మెకు సిద్ధమైన ప్రభుత్వ ఉద్యోగులు..
# మే 15 నుంచి బంద్..?

తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రకటించిన దాని ప్రకారం.. ఈ నెల 15వ తేదీ నుండి అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేపట్టనున్నారు. దీంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోనున్నాయి. అంతేకాకుండా.. జూన్ 9వ తేదీన హైదరాబాద్ నగరంలో దాదాపు 50 వేల మంది ఉద్యోగులతో ఒక భారీ మహాధర్నా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

గత 16 నెలలుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు .. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై వేచి చూసే ఓపిక లేదని తేల్చి చెబుతున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోగా, కనీసం చర్చలకు కూడా పిలవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అనేక ముఖ్యమైన డిమాండ్లను ఉద్యోగులు ముందుకు తెచ్చారు. వాటిలో ముఖ్యమైనవి పెండింగ్‌లో ఉన్న రూ. 9 వేల కోట్ల బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలి, ఉద్యోగులకు త్వరగా పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని అమలు చేయాలిజజ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈ డిమాండ్లతో పాటు, ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు పట్టుబడుతున్నారు.

తమ నిరసనను మరింత తీవ్రతరం చేయడానికి ఉద్యోగులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. వర్క్ టు రూల్ (నిబంధనల ప్రకారం మాత్రమే పని చేయడం), పెన్ డౌన్ (పనిని నిలిపివేయడం).. సామూహిక సెలవుల వంటి చర్యల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వారు యోచిస్తున్నారు. ఈ ఉద్యమంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగుల ఐక్య పోరాటం ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపుతుందో లేదో చూడాలి.

ఇదిలా ఉండగా.. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో పాటు తాను కూడా కార్మికుల సమస్యలను వినడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం.. ప్రయాణికుల సౌకర్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. సంస్థ ప్రస్తుతం నష్టాల నుండి క్రమంగా కోలుకుంటోందని, సమస్యలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని ఆయన వివరించారు. ఈ సమయంలో సమ్మెకు వెళ్లడం సరికాదని, కార్మికులు సహకరించాలని ఆయన కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు.

# పక్క రాష్ట్రాల వారికీ తెలంగాణలో రేషన్ కార్డులు



తెలంగాణ: ప్రభుత్వం అందించే ఉచితాలు అవసరమా? లేదా? అనే విషయంపై ప్రస్తుతం విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఉచిత పథకాలు ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన భారం మోపుతాయని.. కొన్నిసార్లు అర్హత లేని వ్యక్తులు కూడా పొందే అవకాశం ఉంటుందని కొందరి అభిప్రాయం. అన్నీ ఉచితంగా లభిస్తే ప్రజలు పనిచేయడానికి లేదా స్వయం సమృద్ధి సాధించడానికి ప్రయత్నించకపోవచ్చునని.. ఇది దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తుందని కూడా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక కామెంట్స్ చేశారు. వాస్తవంగా చెప్పాలంటే ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలు తగ్గించాలని అన్నారు. 'ప్రభుత్వంలో ఉండి చెప్పకూ డదని కానీ.. ఉచితాలు తగ్గించాలి. ఉచితం కేవలం అర్హులకు మాత్రమే ఉండాలి. నిరుపేదకు ఉండాలి. తినటానికి తిండిలేని వాడికి మాత్రమే బియ్యం ఇవ్వాలి. అమ్ముకునేవాడికి ఇవ్వటం కరెక్ట్ కాదు. ఎన్టీరామారావు రూ.3 బియ్యం ఉన్నప్పుడు రూ.2కు ఇస్తే దేవుడన్నారు. ఇప్పుడు రూ. 60 అయినా ఉచితంగా ఇస్తా రా..? ఇది పద్దతి కాదు. మీ ఊర్లో రేషన్ కార్డులు లేనివారిని ఓ 10, 20 మందిని తీసుకురండి. అంటే అందరూ పేదవాళ్లేనా..? తెలంగాణలో ఉన్న కుటుంబాలే కోటి పది లక్షలు. రేషన్ కార్డులు మాత్రం కోటి 25 లక్షలు. అంటే పక్క రాష్ట్రాల వారికి కూడా ఇక్కడ కార్డులు ఉన్నయ్.' అని తుమ్మల వ్యాఖ్యానించారు.

ఇక ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. గతంలో పంట దిగుబడికి ఎక్కువ సమయం పట్టేదని.. కానీ, ఇప్పుడు నాణ్యమైన విత్తనాలు, మొక్కల వల్ల మూడేళ్లలోనే దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చునని అన్నారు. రాష్ట్రమంతటా ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశం ఉందని.. రైతులు తమ అనుభవంతో పాటు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. కలెక్టర్లకు లక్ష రూపాయల జీతం ఉంటే.. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎకరానికి అన్ని ఖర్చులు పోను నెలకు రెండు లక్షల ఆదాయం వస్తుందన్నారు. వరి సాగులో కూడా కొంతవరకు ఆరుతడి విధానాన్ని పాటించాలని, వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

# ఉచిత సన్నబియ్యం పథకం.. అర్హతలు... దరఖాస్తు విధానం

తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాలకు ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఆరుగురు వ్యక్తులకు 6 కిలోల చొప్పున నెలకు 36 కిలోల సన్నబియ్యం అందిస్తున్నారు. దీంతో పేదలకు సన్నబియ్యం అందడమే కాకుండా, రాష్ట్రంలో సన్నబియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి. బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. సన్నబియ్యం పథకానికి ఎవరు అర్హులు? రేషన్ కార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

రాష్ట్రంలోని పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఉచిత సన్న బియ్యం పథకం' ప్రారంభించింది. రేషన్ షాపుల (ప్రజా పంపిణీ కేంద్రాలు) ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, పేదలకు సన్నబియ్యం అందుతోంది. 2025 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. కుటుంబంలో ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందజేస్తున్నారు. రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోంది.

బియ్యం పంపిణీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఒక కిలో బియ్యంపై రూ.40 వరకు ఖర్చు అవుతోంది. ఇంత ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యాన్ని కొంత మంది మాత్రమే తింటున్నారు. మధ్య తరగతి ప్రజలు రేషన్ షాపులో తెచ్చుకున్న ఈ దొడ్డు బియ్యాన్ని కిలోకు రూ. 8 నుంచి 10కి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు.

### రేషన్ కార్డు దరఖాస్తు విధానం...

తెలంగాణ ప్రభుత్వం 2025 జనవరిలో ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. జనవరి 16 నుంచి 31 వరకు బయోమెట్రిక్ వెరిఫికేషన్, ఆధార్ లింకింగ్ ప్రక్రియలు పూర్తి చేశారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ పెండింగ్‌లో ఉండటంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించి లబ్ధిదారులను గుర్తించి, రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. కొత్తగా పెళ్లైన దంపతులు రేషన్ కార్డు కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

వ్యాపారులు ఆ బియ్యాన్ని మళ్లీ పాలిష్ చేసి హోటళ్లకు, టిఫిన్ సెంటర్లకు, దుకాణాలకు విక్రయిస్తున్నారు. కొంత మంది వ్యాపారులు గ్రామాల్లో బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. దీనివల్ల ఈ పథకం ప్రయోజనం నెరవేరకపోవడమే కాకుండా.. తప్పుదారి పడుతోంది. వేల కోట్ల రూపాయలు దళారులు, అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నాయి.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడింది. పేదలకు సన్న బియ్యం అందుతోంది. దీంతో ఈ పథకానికి మంచి స్పందన వస్తోంది.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2025 ఉగాది కానుకగా సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. రేషన్ కార్డులపై గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయగా.. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలోనే ఈ మేరకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ ఇచ్చి రైతుల వద్ద నుంచి సన్న వడ్లను కొనుగోలు చేసింది. వాటిని మిల్లింగ్ చేయించి, రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది.

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నారు. కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి 6 కేజీల చొప్పున బియ్యం అందుతుంది. 2025 జనవరిలో జారీ చేసిన కొత్త రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 91.19 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 2.82 కోట్ల మంది లబ్ధి పొందనున్నారు.

కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి, మరికొన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు అందిచనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే, తెలంగాణలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య కోటి దాటుతుంది. లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరుతుంది. వీరందరికీ సరఫరా చేసేందుకు నెలకు 1.80 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వానికి ఏటా అదనంగా రూ. 2,800 కోట్ల భారం పడనుంది.

### దరఖాస్తు విధానం ఏంటి?

సన్నబియ్యం పథకం కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తారు. అయితే, కొత్తగా రేషన్ కార్డు పొందాలనుకునే వారు మాత్రం దరఖాస్తు కోసం కింద పేర్కొన్న ప్రక్రియను అనుసరించాలి.



**3 రకాల రేషన్ కార్డులు..**

తెలంగాణలో ప్రజలకు మూడు రకాల రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. వీరందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తారు.

**అంత్యోదయ అన్న యోజన కార్డులు..**

- 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వితంతువులకు 'అంత్యోదయ అన్న యోజన కార్డు'లు జారీ చేస్తారు.
- 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వికలాంగులు ఈ కార్డులను పొందవచ్చు.
- భూమి లేని వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులవారు, సన్నకారు రైతులు, రిక్షా తొక్కుకునేవారు, గ్రామీణ కళాకారులు, వడ్రంగి, కమ్మరి మొదలైనవారు కూడా ఈ కార్డును పొందవచ్చు.
- కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు అంతకంటే తక్కువ, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల కంటే తక్కువ ఉన్న కుటుంబాలు అంత్యోదయ ఆహార భద్రతా కార్డును పొందవచ్చు.
- 3.50 ఎకరాల కంటే తక్కువ తరి భూమి ఉన్నవారు లేదా 7.50 ఎకరాల కంటే తక్కువ ఖుష్కీ భూమి (నీటి పారుదల సౌకర్యాలు లేనిది) కలిగి ఉన్న వ్యక్తులు కూడా ఈ కార్డుకు అర్హులు.
- ఆహార భద్రతా కార్డులు
- కొంత స్థిరమైన ఆదాయం కలిగి ఉండి, పైన పేర్కొన్న ఏ వర్గాలలోకి రాని కుటుంబాలు 'ఆహార భద్రతా కార్డులు' పొందడానికి అర్హులు.

**తెలంగాణలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు సాధారణ పద్ధతి..**

- ప్రజా పాలన కేంద్రాల నుంచి రేషన్ కార్డు దరఖాస్తు ఫామ్‌ను తీసుకోవాలి.
- సమీపంలోని మీసేవా కేంద్రం నుంచి కూడా దరఖాస్తు ఫామ్‌ను పొందవచ్చు. లేదా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- దరఖాస్తు ఫామ్‌లో దరఖాస్తుదారుడు, అతడి కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను నింపాలి.
- పూర్తి చేసిన దరఖాస్తు ఫామ్‌ను అవసరమైన పత్రాలతో కలిపి మండల కేంద్రంలో సమర్పించాలి. లేదా మీసేవా కేంద్రంలో నిర్ణీత రుసుము చెల్లించి సమర్పించాలి.

### రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్ ఎలా తెలుసుకోవాలి?

మీ సేవా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, అర్హులైతే, రేషన్ కార్డు జారీ చేసేందుకు సిఫారసు చేస్తారు. సంబంధిత అధికారుల ద్వారా వివిధ దశల్లో వెరిఫికేషన్ అనంతరం రేషన్ కార్డు జారీ అవుతుంది. పారదర్శకత కోసం లబ్ధిదారుడి వేలిముద్రలు తీసుకొని రేషన్ పంపిణీ చేస్తారు. మీ రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో తెలంగాణ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు.

**రేషన్ కార్డు దరఖాస్తు కోసం అవసరమైన పత్రాలు..**

- నివాస ధ్రువీకరణ పత్రం
- ఐడెంటిటీ కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తదితర గుర్తింపు కార్డులు)
- దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో

**సన్నబియ్యం పంపిణీ ప్రయోజనాలు ఏంటి?**

- పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.
- కుటుంబంలో ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం.
- కుటుంబ ఆర్థిక భారం తగ్గుతుంది.
- పోషకాహార భద్రత పెరుగుతుంది.
- బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట.
- మార్కెట్లో సన్నబియ్యం ధరలు తగ్గుదల.

గతంలో ఒక కుటుంబంలో నలుగురు ఉంటే ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున నెలకు 24 కిలోల దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారు. చాలా మంది రేషన్ షాపుల్లో తీసుకున్న ఈ బియ్యాన్ని కిలో రూ.10 చొప్పున బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసి, రూ. 50 పెట్టి 25 కిలోల సన్న బియ్యం కొనేవారు. అమ్మిన దొడ్డు బియ్యానికి రూ.240 వస్తే, కొన్న సన్న బియ్యానికి రూ.1,250 ఖర్చు చేయాల్సి వచ్చేది. అంటే.. ఉచితంగా బియ్యం పంపినీ చేస్తున్నా.. సన్న బియ్యం కోసం ఒక కుటుంబం నెలకు రూ.1010 ఖర్చు చేసేది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,120 చొప్పున బియ్యం కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చేది. ఒక్కొక్క వ్యక్తిపై సంవత్సరానికి రూ.2,880 భారం పడేది.

రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారుల్లో దాదాపు 80 శాతం మంది దొడ్డు బియ్యాన్ని అమ్మి సన్న బియ్యం కొంటున్నారని అధికారులు అంచనా వేశారు. ఇందుకోసం వాళ్లు ఇతర అవసరాలను, ఇంటి ఖర్చులను తగ్గించుకుంటున్నట్లు గుర్తించారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ఈ సమస్యలన్నింటికీ చెక్ పడింది.

ఉచిత సన్నబియ్యం పంపిణీ పేద ప్రజలకు ఉపశమనం కలిగించే పథకంగా నిలుస్తోంది. పేదల ఆత్మగౌరవానికి ఈ పథకం ప్రతీకగా నిలవడమే కాకుండా, ఆర్థికంగా దోహదపడుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరూ దీని ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

# 'రాజీవ్ యువ వికాసం' అప్లయ్ చేశారా..?

తెలంగాణ: రాజీవ్ యువ వికాసం పథకం అప్లయ్ చేసుకున్న వారికి అలర్ట్. ఈ పథకం ద్వారా రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి కానుంది. తక్కువ సిబిల్ స్కోర్లు, గత రుణాల బకాయిలు ఉన్నవారి దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఈ పథకానికి 16 లక్షల పైగా దరఖాస్తులు రాగా.. మండల స్థాయిలో పరిశీలన పూర్తయింది.

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించేందుకు రేవంత్ సర్కార్ రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా సొంత వ్యాపారం చేయాలనుకునే యువతకు ఆర్థిక సాయం చేయనున్నారు. రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేయనున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని సర్కార్ నిర్ణయించింది.

అయితే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ కీలకంగా మారనుంది. పథకానికి అప్లయ్ చేసుకున్న లబ్ధిదారుల్లో తక్కువ సిబిల్ స్కోర్ ఉన్న దరఖాస్తుదారుల రుణాలు తిరస్కరించే అవకాశం ఉంది. గతంలో వ్యవసాయ, గృహ, వాహన లేదా వ్యక్తిగత రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని వారి దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోరని తెలుస్తోంది. రుణాలు, వడ్డీ చెల్లించని డిఫాల్టర్లు, తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారిని మినహాయిస్తే.. దాదాపు 60 శాతం మంది అర్హత సాధిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ పథకం కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి సిబిల్ స్కోర్‌ను బ్యాంక్ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కోసం ఒక్కో దరఖాస్తుకు రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేయాలని కొన్ని బ్యాంకులు నిర్ణయించాయి. ఈ విషయాన్ని బ్యాంక్ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి తెలియజేశారు. మొత్తం 16 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. ఒక్కో దరఖాస్తుకు రూ. 100 వసూలు చేసినా బ్యాంకులకు సుమారు రూ. 16 కోట్ల ఆదాయం వస్తుంది. అయితే, బ్యాంకుల ఈ ఫీజు వసూలు ప్రతిపాదనను ఎస్సీ సంక్షేమ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో సిబిల్ స్కోర్ తనిఖీకి ఫీజు మినహాయింపు ఇవ్వాలని బ్యాంకులను ప్రభుత్వం కోరనుంది.

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి 16,25,441 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో అత్యధికంగా బీసీల నుండి 5,35,666, ఎస్సీల నుండి 2,95,908, ఎస్టీల నుండి 1,39,112, ఈబీసీల నుండి 23,269, మైనారిటీల నుండి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీల నుండి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు మండల స్థాయి అధికారులు 70 శాతం దరఖాస్తులను పరిశీలించారు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత.. బ్యాంకు అధికారులు వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారు. అర్హుల జాబితాను ఈ నెల చివరి నాటికి మండల అధికారులు కలెక్టర్‌కు పంపనున్నారు. అనంతరం తుది జాబితాను విడుదల చేసి ప్రభుత్వానికి అందజేస్తారు.

# అమ్మాయితో ఎమ్మెల్యేకు ఫోన్.. ఎంతకు తెగించార్రా..!

జగిత్యాల: పట్టణంలో గల్ఫ్ ఏజెంట్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. నవీన్ అనే వ్యక్తి ఓ యువతిని టెలీ కాలర్‌గా నియమించుకొని.. లక్ష్మి గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో అనుమతి లేకుండా గల్ఫ్ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్నాడు. ఆ యువతి ఎమ్మెల్యే అది శ్రీనివాస్‌కు ఫోన్ చేయడంతో ఈ దందా బయటపడింది. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు దాడి చేసి నవీన్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏజెన్సీల వివరాలు తెలుసుకున్నాకే డబ్బులు చెల్లించాలని పోలీసులు హెచ్చరించారు.

గల్ఫ్ దేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలుకుతూ తెలంగాణలోని అమాయక ప్రజల నుంచి కొంతమంది ఏజెంట్లు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ వీసాలు, తప్పుడు ఉద్యోగ ఒప్పందాలు సృష్టించి నిరుద్యోగులను మోసగిస్తున్నారు. చాలా మంది బాధితులు గల్ఫ్‌కు చేరుకున్న తర్వాత అక్కడ ఉద్యోగాలు, జీతాలు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరిని అక్రమంగా తరలించి అక్కడ బందీలుగా చేసి చిత్రహింసలు పెడుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.

మోసగాళ్ల వలలో చిక్కుకున్న బాధితులు తమ డబ్బులు కోల్పోవడమే కాకుండా, భవిష్యత్తుపై ఆశలు కూడా వదులుకుంటున్నారు. ఈ మోసాల వెనుక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందని, నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. అయినా గల్ఫ్ ఏజెంట్ల మోసాలు ఆగటం లేదు. తాజాగా.. ఓ ఎమ్మెల్యేకే బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. ఓ అమ్మాయిని టెలీ కాలర్‌గా నియమించుకొని ఎమ్మెల్యేకు ఫోన్ చేయించారు. గల్ఫ్ పంపిస్తామంటూ మాయ మాటలు చెప్పారు. దీంతో సదరు ఎమ్మెల్యే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా.. అసలు గుట్టు బయటపడింది.

జగిత్యాల జిల్లాలో గల్ఫ్ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ట్రావెల్స్ దందా వెలుగులోకి వచ్చింది. సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన నవీన్ అనే వ్యక్తి.. ఓ అమ్మాయిని టెలీ కాలర్‌గా నియమించి జగిత్యాలలోని జంబిగద్దెలో అనుమతి లేకుండా లక్ష్మి గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో ఈ అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఆ యువతి అమాయక ప్రజలకు ఫోన్లు చేసి గల్ఫ్‌కు పంపిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేస్తోంది.

సదరు అమ్మాయి ఎమ్మెల్యే అది శ్రీనివాస్‌కు ఫోన్ చేసి గల్ఫ్ పంపిస్తానని తీయ్యగా మాట్లాడి మోసం చేసే ప్రయత్నం చేసింది. ఈ దందాపై ఎమ్మెల్యే ప్రశ్నించగా.. ఆ యువతి ఆయనపైనే ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఆదివారం పోలీసులు ట్రావెల్స్‌పై దాడి చేసి, ఎలాంటి అనుమతులు లేవని గుర్తించి నవీన్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. రిక్రూటింగ్ ఏజెన్సీల గురించి పూర్తిగా తెలిస్తేనే డబ్బులు చెల్లించాలని సూచిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సులో ...?

కరీంనగర్: కరీంనగర్-2 డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సులో ఒక డ్రైవర్ 11 మంది ప్రయాణికులకు నకిలీ టికెట్లు ఇచ్చి రూ. 3,740 కాజేసే ప్రయత్నం బొల్లారం వద్ద తనిఖీల్లో బయట పడింది. కొందరికి పాత టికెట్లు, మరికొందరికి చేతితో రాసిన టికెట్లు ఇచ్చాడు. ఈ ఘటనపై డిపో మేనేజర్ చర్యలు తీసుకు ంటామని తెలిపారు. ఇతర డిపోల్లోనూ ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం. టికెటింగ్ ప్రక్రియను పర్యవేక్షిం చాలని అధికారులు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సుల్లో కొందరు డ్రైవర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తూ సంస్థకు నష్టం కలిగిస్తున్న ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. కరీంనగర్-2 డిపోకు సుమారు వంద వరకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వీటి నిర్వహణ బాధ్యతను జేబీఎం అనే ప్రైవేట్ సంస్థ చూసుకుంటోంది. ఈ బస్సుల్లో టిమ్ (టికెట్ ఇష్యూయి ంగ్ మెషిన్) ద్వారా డ్రైవర్‌లే టికెట్లు జారీ చేస్తుండటంతో కొందరు డ్రైవర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటనలో.. శనివారం ఉదయం కరీంనగర్ నుండి జేబీఎస్‌కు వెళ్తున్న ఒక ఎలక్ట్రిక్ బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా.. అందులో 11 మందికి డ్రైవర్ నకిలీ టికెట్లు ఇచ్చి రూ. 3,740 సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశాడు. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మోసపోయిన ప్రయాణికుల్లో ఐదుగురికి ఇదివరకే జారీ చేసిన టికెట్లను ఇవ్వగా.. మరో ఆరుగురికి టిమ్ పనిచేయడం లేదంటూ తెల్ల కాగితంపై టికెట్ రాసిచ్చినట్లు సమాచారం. ఈ అక్రమం బొల్లారం వద్ద ఆర్టీసీ అధికారులు సాధారణ తనిఖీలు చేస్తుండగా బయటపడింది.

ఈ విషయంపై కరీంనగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఘటన తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నిబంధనల ప్రకారం సంబంధిత డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అయితే.. కరీంనగర్-2 డిపో ఒక్కటే కాదు.. ఇతర డిపోల్లో కూడా ఇలాం టి అక్రమాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలు స్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల్లో టికెటింగ్ ప్రక్రియలో ఉన్న లొసుగు లను కొందరు డ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం.

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ బాధ్యత ప్రైవేట్ సంస్థకు అప్పగించినప్పటికీ.. టికెటింగ్ విషయంలో ఆర్టీసీ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతి ట్రిప్‌లోనూ టికెట్ల జారీని పర్యవేక్షించడం.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. టిమ్‌ల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయడం .. డ్రైవర్లకు టికెటింగ్ ప్రక్రియపై మరింత శిక్షణ ఇవ్వడం కూడా అవసరం. ఇలాంటి చర్యలు తీసుకుంటేనే ఆర్టీసీకి జరుగుతున్న నష్టాన్ని నివారించవచ్చు. ప్రయాణికుల డబ్బును కాపాడవచ్చు. ఇతర డిపోల్లో కూడా ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# 2 రోజుల షూట్ కోసం ఇన్ని నెలలు వెయిట్ చేశారా?



పవన్ కళ్యాణ్ హీరోగా 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని పాత్రలో పవన్ కనిపించనున్నారు. రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ మూవీ ఫస్ట్ పార్ట్.. 'హరి హర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. దాదాపు ఐదేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రానికి ఎట్టకేలకు విముక్తి లభిస్తోంది.

పవన్ కళ్యాణ్ ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న సినిమా 'హరిహర వీరమల్లు'. దాదాపుగా ఐదేళ్లుగా సెట్స్ మీద ఉన్న ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు వర్క్ చేశారు. అయినా ఫస్ట్ పార్ట్ ని కంప్లీట్ చేయడానికి చాలా ఎక్కువ సమయమే తీసుకున్నారు. కారణాలు ఏవైనా ఈ సినిమా లేట్ అవ్వడంతో ఫ్యాన్స్ సైతం అంచనాలు తగ్గించుకుంటూ వచ్చారు. అయితే ఎట్టకేలకు వీరమల్లుకు మోక్షం కలుగుతోంది. ఫైనల్ గా పవన్ ఈ సినిమా షూటింగులో పాల్గొన్నారు. సోమవారంతో పెండింగ్ వర్క్ ను కంప్లీట్ చేసారు.

'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ అప్పుడెప్పుడో పూర్తవ్వాల్సింది. పవన్ కళ్యాణ్ ప్రాధాన్యతా క్రమం మారడం, ఆ తర్వాత పాలిటిక్స్ లో బిజీ అవ్వడం, ఎన్నికల్లో గెలిచి డిప్యూటీ సీఎం అవ్వడంతో ఆ సినిమా బాగా ఆలస్యమైంది. అయితే లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో ఒక యాక్షన్ సీక్వెన్స్ కోసం పవన్ సెట్స్‌లో అడుగుపెట్టడంతో, షూటింగ్ దాదాపు కంప్లీట్ అయిపోయిందని.. పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతుందని.. మార్చి 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఏదీ అనుకున్నట్లు జరగలేదు.

తాను కాల్షీట్స్ ఇచ్చానని, కానీ వాళ్లే ఉపయోగించుకోలేకపోయారని డిసెంబర్ నెలాఖరున పవన్ కళ్యాణ్ మీడియాతో స్వయంగా చెప్పారు. 'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించి ఒక బ్లాక్ షూటింగ్ పెండింగ్ లో ఉంది. వారం రోజులు వర్క్ చేస్తే ఆ సినిమా పూర్తవుతుంది అని తెలిపారు. అప్పట్నుంచి ఆ బ్లాక్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని ఫ్యాన్స్ అందరూ ఎదురు చూస్తున్నారు. నాలుగు నెలలు గడిచిపోయాయి కానీ.. పవన్ షూటింగ్ కి రాలేదు.. ఆ బ్లాక్ షూట్ పూర్తవ్వనూ లేదు. దీంతో మే 9వ తేదీకి సినిమా విడుదల వాయిదా వేశారు. ఇప్పుడు మరో డేట్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. అంతకంటే ముందే పవన్ ఈ సినిమా సెట్స్ లో అడుగుపెట్టేసాడు. అయితే పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఆ కీలకమైన బ్లాక్ ను 7 రోజులు తీయడం లేదు. 2 రోజుల్లోనే పూర్తి చేస్తున్నారు. సోమవారం షూటింగుతో ఈ సినిమాకి ప్యాకప్ చెప్పబోతున్నారు. అంటే పవన్ కేవలం రెండు రోజుల కాల్షీట్స్ కోసం మేకర్స్ నాలుగు నెలలకు పైగానే వెయిట్ చేసారు. ఆయన కోసం వారం రోజులు అనుకున్నది రెండు రోజులకు కుదించారు. ఇదేదే అప్పుడే చేసుకుంటే నిర్మాతలకు చాలా డబ్బులు ఆదా అయ్యేవి.. సమయం వృథా అయ్యేది కాదు. అనుకున్న టైంకి సినిమా థియేటర్లలోకి వచ్చేది. మిగతా సినిమాలకు ఇబ్బంది లేకుండా ఉండేది. ఏపీ ఉపముఖ్యమంత్రి బిజీగా ఉండటంతో చివరకు 2 రోజుల డేట్స్ దొరికాయి. దీంతో గుమ్మడికాయ కొట్టేయడానికి రెడీ అయ్యారు.

# జగదేకవీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్..



శ్రీదేవి జంటగా రూపొందిన క్లాసిక్ మూవీ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' మరోసారి థియేటర్లలో మాయ చేయనుంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీకి సంబంధించిన ఎన్నో విశేషాలు సోషల్‌మీడియాలో అలరిస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ సమయంలో రూ.6లు ఉన్న టిక్కెట్.. బ్లాక్‌లో ఏకంగా రూ.210లు అమ్ముడుపోయిందట. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వెల్లడించింది. ఈ క్రేజ్ చూసి ఇప్పటితరం ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. మెగాస్టార్ మూవీ అంటే ఆ మాత్రం ఉండాలి కదా.. మూవీ ఒకటి. మెగాస్టార్ చిరంజీవి అందాల భామ శ్రీదేవి జంటగా నటించిన ఈ సినిమా మే 9, 1990 న విడుదలై ప్రభంజనం సృష్టించింది. మండు వేసవిలో విడుదలైన ఈ సినిమాకి అనూహ్యంగా తుఫాను అడ్డంకిగా మారినా ప్రజలు అవన్నీ లెక్కచేయక థియేటర్లకు క్యూ కట్టడం విశేషం. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు టేకింగ్, అశ్వనీదత్ ప్రొడక్షన్ వాల్యూస్, ఇళయరాజా సంగీతం, శ్రీదేవి అందాలు, చిరంజీవి నటన, ఎ. విన్సెంట్, కె.ఎస్. ప్రకాశ్ సినిమాటోగ్రఫీ.. ఇలా అందరూ ఈ సినిమా అఖండ విజయానికి కారణమయ్యారు. సరిగ్గా 35 ఏళ్ల తర్వాత ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమా గురించి ఆసక్తికరమైన విశేషాలు పంచుకుంటోంది నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్.

ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు రూ.6లు ఉన్న టిక్కెట్ బ్లాక్‌లో ఏకంగా రూ.210కి అమ్ముడుపోయిందట. ఈ విషయంపై అప్పట్లో పేపర్లో కూడా వార్తలొచ్చాయి. రీ రిలీజ్ సందర్భంగా ఆ విషయాన్ని గుర్తుచేస్తూ వైజయంతి మూవీస్ బ్యానర్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్ని ప్రస్తావించింది. దీంతో ఇది కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది. దీనిపై స్పందిస్తోన్న నెటిజన్లు ఈ సినిమా గురించి అప్పటి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు, యాడ్స్‌లను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ మూవీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా ఇప్పటివరకు రీ రిలీజ్ అయిన సినిమాల కలెక్షన్లు దాటేయొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాన్ని 2డీతో పాటుగా 3డీలో రీరిలీజ్ చేస్తున్నట్లుగా వైజయంతీ మూవీస్ సంస్థ గతవారం ప్రకటించింది. ఇందులో భాగంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని ఫార్మాట్ లోకి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ సినిమాలో 3డీ వెర్షన్ లో రీ రిలీజ్ అయ్యే తొలి సినిమా ఇదే కావడం విశేషం. దీని కోసం ఏకంగా రూ. 8 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఆడియన్స్ కి సరికొత్త విజువల్ ఎక్స్ పీరియన్స్ ను అందించడానికి టీమ్ కష్టపడుతోంది. నిర్మాత అశ్వనీదత్ అల్లుడు, 'కల్కి 2898 ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్ పర్యవేక్షణలో ఈ వర్క్ జరుగుతోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# నన్ను యాడ్ చేయట్లేదు



హీరో శ్రీవిష్ణు నటించిన లవ్, కామెడీ ఎంటర్‌టైనర్ 'సింగిల్' మే 9న థియేటర్లకు రాబోతుంది. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. ఆల్రెడీ ట్రైలర్‌తో హైప్ పెంచిన ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని, 2 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌తో రెడీగా ఉంది. ప్రమోషన్లలో బిజీగా ఉన్న శ్రీవిష్ణు, ఇటీవల కొన్ని సంభాషణలపై వివాదం రావడంతో క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించినట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ద్వారా సమర్పిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. ఫుల్ లెంగ్త్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకి కార్తీక్ రాజు డైరెక్టర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, ట్రైలర్ ఈ మూవీపై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. మే 9న రిలీజ్ అయ్యే ఈ మూవీ ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను అలరిస్తుందన్న నమ్మకం ఉందని మేకర్స్ ధీమాగా చెబుతున్నారు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా రన్‌టైమ్‌ను 2 గంటల 10 నిమిషాలుగా లాక్ చేశారట.

సినిమా రిలీజ్ దగ్గర పడుతుండటంతో హీరో శ్రీవిష్ణు ప్రమోషన్లలో జోరు పెంచారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. టాలీవుడ్‌లో హీరోలకు ఓ వాట్సాప్ గ్రూప్ ఉండేదని విన్నాను.. కానీ అప్పటికి నేను హీరో కాలేదు' అని చెప్పారు. హీరో అయిపోయారు కదా ఇప్పుడు యాడ్ చేయలేదా? అని యాంకర్ అడగ్గా నాకు తెలీదండి... దాని గురించి పట్టించుకోలేదు కూడా.. అని సమాధానమిచ్చారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ఈశ్వర్ సినిమా నుంచి ఆయనకు తాను డై హార్ట్ ఫ్యాన్ అని చెప్పారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సింగిల్' ట్రైలర్‌లో కొన్ని సంభాషణలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీంతో శ్రీవిష్ణు కన్నప్ప టీమ్‌కి క్షమాపణలు చెప్పారు. సంబంధిత సీన్స్ తొలగించాలని.. అవి సినిమాలో ఉండవని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే క్షమాపణలు చెబుతున్నానని.. ఇకపై ఇలాంటివి జగరకుండా జాగ్రత్తలు తీసుకుంటానని చెప్పారు.

'సామజవరగమన' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ అందుకున్న వర్సటైల్ హీరో శ్రీ విష్ణు.. గతేడాది 'ఓం భీమ్ బుష్', 'స్వాగ్' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. వాటిల్లో ఒక సినిమా పర్వాలేదనిపించుకోగా, ఇంకో చిత్రం నిరాశ పరిచింది. ఇప్పుడు 'చసింగిల్' అనే సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

# సినిమాలకు రిటైర్‌మెంట్...

సాధారణ బస్ కండక్టర్ నుంచి ప్రపంచమంతా కీర్తించే సూపర్‌స్టార్‌గా ఎదగడం వరకు రజినీకాంత్ జీవిత ప్రయాణం అందరికీ ఆదర్శప్రాయం. 1975లో 'అపూర్వ రాగంగల్' మూవీతో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన కెరీర్ మొదట్లో చిన్న క్యారెక్టర్లు, విలన్ వేషాలు వేశారు. ఆయన నడిచే స్టైల్, సిగరెట్ తాగడం, కళ్లజోడు తిప్పడం వంటి హావభావాలు ఆయన్ని సూపర్‌స్టార్‌ని చేశాయి. తమిళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించాడు.

1995లో వచ్చిన 'బాషా' చిత్రం రజినీ కెరీర్‌లో గొప్ప మలుపు. 'బాషా ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్లే' అంటూ ఆయన చెప్పిన డైలాగ్ 30 ఏళ్లయినా మార్మోగుతోంది. ఆ తర్వాత వచ్చిన అరుణాచలం, నరసింహ, చంద్రముఖి, ముత్తు, శివాజీ, రోబో చిత్రాలు ఆయన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. వయసు మీద పడుతున్నా ఆయనలోని స్టైల్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. 'జైలర్' మూవీతో రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన రజినీ గతేడాది 'వేట్టయాన్'తో అలరించాడు. ప్రస్తుతం ఆయన లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'కూలీ' మూవీలో నటిస్తున్నారు. 'జైలర్ 2'లో షూటింగ్ కూడా ప్రస్తుతం కేరళలో జరుగుతోంది.

75 ఏళ్ల వయసులోనూ కుర్రహీరోలకు ధీటుగా



రజినీకాంత్ వరుస ప్రాజెక్టులు లైన్లో పెడుతున్నారు. వయసు మీద పడుతుండటంతో తరుచూ అనారోగ్యానికి గురవుతుండటం ఫ్యాన్స్‌ని కలవరపరుస్తోంది. ఈ క్రమంలోనే సినిమాల నుంచి రజినీకాంత్ రిటైర్ కాబోతున్నారన్న వార్తలు వస్తున్నాయి.తాజాగా ఇదే విషయాన్ని రజినీకాంత్ భార్యని ఓ విలేకరి అడగ్గా... ' మీ ప్రశ్నకు నాకు సమాధానం తెలిస్తే బాగుండేది.. నేనే మీకు చెప్పేదాన్ని' అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో రజినీ రిటైర్‌మెంట్ అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది.

2023లో నెల్సన్ దిలీప్‌కుమార్, రజినీకాంత్ కాంబోలో వచ్చిన 'జైలర్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'జైలర్ 2' తెరకెక్కుతోంది. దీని షూటింగ్ ప్రస్తుతం కేరళలో జరుగుతోంది. ఇందులో నందమూరి బాలకృష్ణ కీలకపాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతుం డగా.. యూనిట్ నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ సినిమా తర్వాత ఆయన మణిరత్నం సినిమాలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని ప్రాజెక్టులు చేతిలో ఉండగా రజినీకాంత్ రిటైర్‌మెంట్ తీసుకుంటారా? అన్న అనుమానం ప్రేక్షకులకు కలుగుతోంది.

# బాక్సాఫీసుని అల్లాడిస్తోన్న స్టార్ 




నాని, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ ' విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ?101 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో తొలి రోజు ?21 కోట్లు, రెండో రోజు ?10.5 కోట్లు, మూడో రోజు ?10.4 కోట్లు, నాలుగో రోజు ?9.5 కోట్ల నెట్ వసూలు చేసింది. నానికి ఓవర్సీస్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా 'హిట్ 3' నిలిచింది.

నేచురల్ స్టార్ నాని హీరోగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన 'హిట్ 3' మూవీ బాక్సాఫీసుని షేక్ చేస్తోంది. మే 1న రిలీజైన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్‌తోనే కనకవర్షం కురిపిస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.101 కోట్లు కలెక్ట్ చేసి సెన్సేషనల్ రికార్డ్ క్రియేట్ చేసింది. 'హిట్ 3' మూవీ తొలిరోజు రూ.43 కోట్లు, రెండో రోజు 19 కోట్లు, శనివారం రూ.19 కోట్లు రాబట్టగా.. ఆదివారం ఏకంగా రూ.22 కోట్లు కొల్లగొట్టి నాని స్టామినాని నిరూపించింది. ఇలా మొత్తం రూ.101 కోట్ల కలెక్షన్లతో నానికి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చింది. నానికి ఇది మూడో రూ.100 కోట్ల చిత్రం కావడం విశేషం.

నాని గత చిత్రాల కంటే ఎక్కువగా ఈ చిత్రానికి కష్టపడ్డాడని, షూటింగ్ చేస్తుండగా గాయపడినా వెనక్కి తగ్గకుండా వెంటనే షూటింగులో పాల్గొన్నాడని డైరెక్టర్ శైలేష్ కొలను ఇంటర్వ్యూల్లో చెప్పాడు. నానికి ఇది వరుసగా నాలుగో హిట్టు కావడం విశేషం. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన నాని.. హిట్ 3 విజయంతో డబుల్ హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతున్నాడు. 'హిట్ 3' జోరు మరో వారం రోజులు కొనసాగితే రూ.200 కోట్ల క్లబ్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మూవీ ఇప్పటికే చాలాచోట్ల బ్రేక్ ఈవెన్ అయి లాభాల్లోకి వెళ్లినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సూర్య 'రెట్రో' పూర్తిగా చతికిలబడటంతో నాని సినిమాకి ఎదురేలేకపోయింది.

మొత్తానికి వేసవిలో టాలీవుడ్‌కి నాని ఓ సాలిడ్ హిట్ ఇచ్చాడని సినీ వర్గాలు అంటున్నాయి. అయితే కోస్తాలో కొన్ని చోట్ల ఈ మూవీ నెమ్మదించినట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్రలో బ్రేక్ ఈవెన్‌కు చేరుకోగా ఈస్ట్‌లో వెనకబడినట్లు తెలుస్తోంది. ఇక కృష్ణాలో బ్రేక్ ఈవెన్ కష్టంగా మారనట్లు టాక్. సినిమాలో వయలెన్స్ ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని పట్టించుకోవడం లేదని అంటున్నారు. విజయవాడ లాంటి సెంటర్లో ఆదివారం చాలా షోలు డల్‌గా సాగాయట. అలాగే గుంటూరులోనూ సినిమా రన్ నెమ్మదించినట్లు ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ 'హిట్ 3' లాంగ్ రన్‌లో అదిరిపోయే కలెక్షన్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ కావడం పక్కా అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. అయితే మే 9 రాబోయే శ్రీవిష్ణు 'చసింగిల్' కి మంచి టాక్ వస్తే 'హిట్ 3' వసూళ్లపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఈ మూవీతో నాని రేంజ్ పెరిగింది అనడం మాత్రం ఎవరూ కాదనలేని విషయం.

# ప్రాణాలతో తిరిగొస్తామో లేదో తెలియదు..



"పూర్వం చైనా నుంచి యూరప్ వరకూ ఒక కనెక్టింగ్ రూట్ ఉండేది.. దాని పేరే సిల్క్ రూట్. అప్పట్లో చైనా సిల్క్ కి యూరప్ లో విపరీతమైన డిమాండ్ ఉండేది. సిల్క్ బిజినెస్ కోసం మొదలైన ట్రేడ్ రూట్ ఇది. హాన్ డైనాస్టీ సమయంలో చైనా సెంట్రల్ ఆసియాతో బిజినెస్ చేయడం మొదలుపెట్టింది. 36 దేశాలను కలిపే దారి పొడవు 6 వేల 400 కిలో మీటర్లు. చైనా, మంగోలియా, ఇండియా, పాకిస్థాన్, ఇరాన్, ఇరాక్, ఈజిప్టు, ఇటలీ.. ఇలా అన్ని దేశాలు కనెక్ట్ అయ్యుంటాయి. అయితే ఈ రూట్‌లో వెళ్తే తిరిగి ప్రాణాలతో వస్తామో లేదో ఎవరికీ తెలియదు. చాలా ప్రమాదకరమైన మార్గం ఇది. ఎందుకంటే గోబీ, తక్లమకన్ ఎడారులు దాటుకుంటూ వెళ్ళాలి. ఇసుక తుఫానుల మధ్య ప్రయాణం చేయాలి. పైగా విపరీతమైన హై టెంపరేచర్స్ ఉండేవి."

"ఒంటెలు, గుర్రాలు లేకుండా ఎవరూ ట్రావెల్ చేయలేరు. చైనా నుంచి టర్కీలో ఉన్న అనటోలియాకి చేరాలంటే ఒక సంవత్సరం పైనే పట్టేది. ఇందులో సిల్క్ ఒక్కటే కాదు.. ఇండియా నుండి మసాలా, కుంకుమ, దాల్చిన చెక్క, మిరియాలు ఎక్స్పోర్ట్ అయ్యేవి. చైనా నుంచి జేడ్, ఏనుగు దంతాలు.. రోమ్ నుంచి గోల్డ్, సిల్వర్.. యుద్ధాల కోసం మంగోలియా గుర్రాలు.. ఇలా రకరకాల బిజినెస్ లు జరిగేవి. ఈ రోడ్డు వలన ఇస్లాం, బుద్ధిజం, క్రిస్టియానిటీ వంటికి ఇక్కడి నుంచి అక్కడికి.. అక్కడి నుంచి ఇక్కడికి వచ్చాయి."

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.